న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

న్యాయవాదులపై తప్పుడు కేసులు నమోదు చేయడం, భౌతిక దాడులకు దిగడం తగదని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ని సూర్యారావు అన్నారు. విజయవాడలోని ఎపి ప్రొఫెషనల్ ఫోరం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సిఐడి తీరును తప్పుపట్టిన న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్, గొట్టిపాటి రామకృష్ణ, హైకోర్టు న్యాయవాది జాడ శ్రావణ్ కుమార్‌కు నోటీసులు ఇవ్వడంపై జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన తెలుపుతూ ఒకరోజు విధులను బహిష్కరించారు. నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, బిసి అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, న్యాయవాదులు గేదెల వాసుదేవరావు, భవానీ ప్రసాద్, శిష్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్‌ల ప్రయివేటీకరణ వద్దు

కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా

ధర్నా చేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సహకార శాఖ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ రుణ పరపతి సంఘాల (పిఎసిఎస్) ప్రయివేటీకరణ, రైతుభరోసా కేంద్రాల్లో విలీనం చేసే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఎపి స్టేట్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.బి రంగనాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవే డిమాండ్లపై యూనియన్ ఆధ్వర్యాన పిఎసిఎస్ ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎసిఎస్‌ల్లో 50 శాతం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ, రైతుభరోసా కేంద్రాల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2019లో జారీ చేసిన ఉద్యోగుల వేతన సవరణ జిఒను వైసిపి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. పిఎసిఎస్‌లను బహుళ ప్రయోజన సంఘాలుగా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పక్కనపెట్టి ప్రయివేటీకరణకు పూనుకుంటోందని విమర్శించారు. ఆదాయ పన్ను, జిఎస్‌టి వల్ల సంఘాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. వాటి నుంచి పిఎసిఎస్‌లకు మినహాయింపునివ్వాలన్నారు. 62 ఏళ్లకు ఉద్యోగ విరమణ పెంపును సహకార సంఘాలకు వర్తింపజేయాలన్నారు. సహకార సంస్కరణల్లో భాగంగా సంఘాలను నిర్వీర్యం చేయడం తగదన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో యూనియన్ జిల్లా అధక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.మోహనరావు, బి.రామారావు, నాయకులు కె.లక్ష్మీనారాయణ, వై.పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి రాధిక

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - నౌపడ

మూలపేట పోర్టు శంకుస్థాపనకు ఈనెల 19న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి జి.ఆర్ రాధిక వెల్లడించారు. మూలపేటలో నిర్మించిన పైలాన్, గంగ పూజ చేసేందుకు సిద్ధం చేసిన ప్రదేశం, నిర్వాసితులతో మాట్లాడేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్యాలరీ, హెలీప్యాడ్‌ను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. మూలపేట హెలీప్యాడ్ నుంచి పైలాన్ ఆవిష్కరణకు, భూమి పూజకు కొద్ది దూరం ఉన్నందున అందుకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు వివిఐపిలకు ఇబ్బందులు కలగకుండా ప్రాంగణానికి దూరంగా గ్యాలరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి మూలపేట నుంచి నౌపడ సభ ప్రాంగణానికి హెలికాప్టర్‌లో చేరుకుంటే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మూలపేట నుంచి నౌపడ వరకు పది కిలోమీటర్లు రోడ్డు మార్గాన చేరుకుంటారని చెప్పారు. ఆ మార్గంలో ఇతర ఏ వాహనాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. సిఎం పర్యటన బందోబస్తు నిమిత్తం సుమారు 1900 మంది సిబ్బందితో పాటు ఆర్మ్‌డ్ రిజర్వు, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని విధులకు కేటాయించామని తెలిపారు.

వేసవి దృష్ట్యా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నాలుగు చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సభా ప్రాంగణానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన వేదిక వెలుపల తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమం ముగిసే వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అవసరమైన జనరేటర్లను ఏర్పాటు చేయాలని ఇపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

23న ఎండిఎంయు నాలుగో మహాసభ

సమావేశంలో మాట్లాడుతున్న మహాలక్ష్మి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (ఎండిఎంయు) జిల్లా 4వ మహాసభను శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా గౌరవాధ్యక్షులు కె.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.ఉత్తర, ఎ.మహాలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు తెలిపారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సంఘ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభకు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని 30 మండలాల నుంచి సుమారు 200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యూనియన్ ఇప్పటివరకు చేసిన కృషిని సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు మహాసభ వేదిక కానుందని తెలిపారు. శ్రమకు తగిన ఫలితం లేకున్నా కార్మికులు వంట కార్మికులు తమ సొంత డబ్బు పెట్టుబడి పెట్టి వంట ఏజెన్సీలను నిర్వహిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, పని భద్రత, వంటకు కావాల్సిన పెట్టుబడి, ఇతర సౌకర్యాలు కల్పించకుండా 20 ఏళ్లుగా ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని విమర్శించారు. మహాసభలో సంఘ నూతన కమిటీని ఎన్నికోనున్నట్లు తెలిపారు.

సిఎం టూర్ షెడ్యూల్ ఖరారు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈనెల 19న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించిన టూర్ షెడ్యూల్ ఖరారైంది. 19న గన్నవరం నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి 9.20కి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ్నుంచి హెలీకాప్టరులో 9.30 గంటలకు బయలుదేరి 10.15 గంటలకు సంతబొమ్మాళి మండలం మూలపేటకు చేరుకుంటారు. 10.20 గంటలకు ముఖ్యమంత్రిని జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలకనున్నారు. 10.25 గంటలకు అక్కడ్నుంచి మూలపేటకు బయలుదేరి 10.30కు చేరుకుని మూలపేట పోర్టు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అక్కడే 10.37 నుంచి 10.47 గంటల మధ్య భూమి పూజ, గంగ పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అక్కడ్నుంచి రోడ్డు మార్గాన తిరిగి హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు.

10.55 గంటలకు హెలీకాప్టరులో బయలుదేరి 11 గంటలకు నౌపడకు చేరుకుంటారు. అక్కడ్నుంచి 11.20 గంటలకు బయలుదేరి 11.25 గంటలకు సభాస్థలికి చేరుకుంటారు. 11.25 నుంచి 11.35 గంటల వరకు మూలపేట పోర్టు ఆర్అండ్ఆర్ కాలనీ, ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, హిరమండలం ఎల్ఐ స్కీమ్ శంకుస్థాపన చేయనున్నారు. 12 నుంచి 12.30 గంటల వరకు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. 12.35 గంటలకు మూలపేట, విష్ణుచక్రం గ్రామస్తులతో మాట్లాడనున్నారు. 12.40 గంటలకు సభాస్థలి నుంచి బయలుదేరి హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 12.45 నుంచి 1.05 వరకు స్థానిక నాయకులతో మాట్లాడనున్నారు. 1.10 గంటలకు అక్కడ్నుంచి విశాఖపట్నం బయలుదేరి వెళ్తారు.

పనుల పూర్తిలో నిర్లక్ష్యం వీడాలి

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం

అధికారులతో సమీక్షిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి - ఆమదాలవలస

సరుబుజ్జిలి, బూర్జ, పొందూరులో నిర్దేశించిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వద్దని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్పీకర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఇంజినీరింగ్ అధికారులు భాగస్వామ్యం కావాల్సిందేనన్నారు. పనులు చేపడుతున్న తీరును నిరంతరం పర్యవేక్షించి నాణ్యతా ప్రమాణాలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సకాలంలో స్పందించకుంటే నోటీసులు జారీ చేసి పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల నిర్మాణంలో జాప్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఇంటింటికీ మంచినీటి కుళాయిల కల్పనలో భాగంగా జల జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసిన పనులు ఏ మేరకు పూర్తయ్యాయని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం ప్రారంభమైనందున పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందించాలని చెప్పారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ నీటిఎద్దడి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రారంభించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ సూర్యనారాయణ, పంచాయతీరాజ్ డిఇ చంద్రశేఖర్, నాలుగు మండలాల పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తల కోసం

www.prajasakti.com

epaper.prajasakti.com

ఆంధ్రా అభివృద్ధిపై మాట్లాడే హక్కు మీకెక్కడిది?

పశుసంవర్ధక శాఖ మంత్రి అప్పలరాజు

పలాస : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు ఎవరు ఇచ్చారని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు తెలంగాణ నాయకులను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. మండలంలోని కేదారిపురం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నాయకులపై మాట్లాడితే పవన్ ఎందుకు స్పందించారో అర్థం కావడం లేదన్నారు. తెలంగాణ నాయకులకు, పవన్‌కు ఏమిటి సంబంధమని ప్రశ్నించారు. అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ఉంగ ప్రవీణ, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, సర్పంచ్ బోడసింగి ధనుంజయరావు, చింతాడ మాధవరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'స్పందన'కు 197 వినతులు

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి భూములు త్యాగం చేసిన తమకు అదనపు పరిహారం నేటికీ అందించలేదని భామిని మండలం కాట్రగడ (బి), భామిని, దిమ్మిడిజోల, పోలికిరి, బాలేరు, గణసర, పెద్దదిమిలి రైతులు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందించారు. నగరంలోని జెడ్‌పి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా పలు సమస్యలపై 197 వినతులు వచ్చాయి. జాయింట కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. వంశధార 87వ ప్యాకేజీకి భూములను ఇచ్చామని, అప్పటి మార్కెట్ విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉండగా రూ.97 వేలు మాత్రమే పరిహారంగా అందించారని చెప్పారు.

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నేటికీ ఇంతవరకు వర్తించలేదని వివరించారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వం ఇస్తామన్న అదనపు పరిహారమైనా ఇప్పించాలని కోరారు. పొందూరు మండలం తోలాపిలో 25 మందికి ఎటువంటి వైకల్యం లేకున్నా వికలాంగ ధ్రువీకరణ పత్రాలను జారీ చేసి పెన్షన్ మంజూరు చేశారని, వీటిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, సమగ్ర శిక్ష ఎపిసి రోణంకి జయప్రకాష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'స్వేచ్ఛా' సంబరాలు ప్రారంభం

ఇచ్ఛాపురం పట్టణంలో విద్యుత్ దీపాలంకరణలు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

స్వేచ్ఛావతి గ్రామదేవత ఉత్సవాలు సోమవారం రాత్రి 11.55 గంటలకు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక పూజల అనంతరం గ్రామదేవత ఆలయం నుంచి గిలాయివీధి, డబ్బురు వీధి మీదుగా తీసుకెళ్లి ఉప్పలవీధిలో ఉత్సవ మండపం వద్ద అమ్మవారిని కొలువుదీర్చారు. అక్కడ్నుంచి ప్రతిరోజూ రోజుకో వార్డు చొప్పున తిరువీధి నిర్వహిస్తారు. మే 15వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంబరాల చివరి రోజున స్వేచ్ఛావతి అమ్మవారిని ఆలయానికి తీసుకొచ్చి పూజలు చేస్తారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ చర్యలు తీసుకుంది. నెల రోజుల పాటు నిర్వహించే సంబరాల సందర్భంగా ప్రతి వీధిలో వారి వారి స్తోమతను బట్టి చందాలు వేసుకుని అనేక కళారూపాలను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణంగా గ్రామ దేవత సంబరాలు మూడు రోజులు గానీ వారం, పది రోజులు గానీ నిర్వహిస్తుంటారు. ఈ సంబరాలను నెల రోజుల పాటు నిర్వహించడం విశేషం. ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్ దీపాలంకరణలతో ఇచ్ఛాపురం పట్టణం వెలుగులతో విరాజిల్లుతోంది. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న స్థానికులు, బంధుమిత్రులు గ్రామ దేవత సంబరాలకు రావడంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది.

బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ...

ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు రాజీనామా

రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న వార్డు మెంబర్లు

ప్రజాశక్తి - మందస / పలాస

బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ శ్రీకాకుళం జిల్లా మందస మండలం టంగారిపుట్టి పంచాయతీ ఉప సర్పంచ్ సవర హడ్డి, వార్డు మెంబర్లు సవర సుశీల, బౌరేంద్రరావు, భాస్కరరావు, మహాలక్ష్మి, హరికృష్ణ రాజీనామా చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వి.తిరుమలరావుకు సోమవారం తమ రాజీనామా లేఖలను అందజేశారు. పదవులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికీ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజనేతరులను ఎస్‌టి జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం సరికాదన్నారు. గిరిజనుల హక్కులను కాలరాసే చర్యలకు ప్రభుత్వం పూనుకుంటోందని విమర్శించారు. అందుకు నిరసనగా తాము రాజీనామా చేసినట్లు తెలిపారు.

మహారాజశ్రీ విజయనగరం ఒకటవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

MOP 472/2019

Between:

పతివాడ అప్పలనాయుడు .....పిటిషనరు

And :

నీలపు శివప్రసాద్ వగైరాలు ......రెస్పాండెంట్లు

To,

2వ రెస్పాండెంటు

జంగిలింకి మహేంధర రావు, S/o సూర్యనారాయణ, ప్లాట్ నెం. 503, అరుణాకొలనీ, నానుభలవీధి, శ్రీకాకుళం టౌన్.

పై నెంబరు కేసు, పిటిషనరు నష్టపరిహారం కోసమై పై కోర్టులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీ యొక్క హాజరు నిమితం తే 9-5-2023ది వాయిదా వేసియున్నారు.

కావున పైన ఉదహరించిన తేదినాడు అనగా **తే 9-5-2023ది నాడు ఉదయం 10-30 గం॥లకు** మహారాజశ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు మరియు అభ్యంతరములు తెలియపరచవలసిందిగా ఇందుమూలంగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

కంది వెంకటేశ్వరరావు
పల్లా రవి
అడ్వకేట్లు, విజయనగరం
సెల్ : 9440705469
9440863666

IN THE HONOURABLE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE CUM PROHIBITION AND EXCISE AT SRIKAKULAM.

I.A.114/2021 in O.S.288/2021

Between:
1.Panili Jagannadham And others --Petitioners/Plaintiffs

And:
Tripurana Venkata Ratnam --Respondent/Defendant

To,
Tripurana Venkata Ratnam w/o Ramesh,Ex-MLC. R/at Door 1-4/6-3-1,Santhinagar colony, Nagavali river bund,Srikakulam city and district.

Please take notice that the above **I.A114/2021** in **O.S.288/2021** is posted to **01/05/2023** for your appearance. you are hereby informed by way of this publication to attend on the said date at **10:30 AM** in person or through advocate before the above said court if you fail to appear the Honourable court will be decided the matter in your absence.

(Order of the Honourable court)

SAMPATHIRAO VASUDEVA RAO
Advocate, Srikakulam
Cell No.9440513541

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A.121/2019 in O.S.215/2018

Between: Ruppa Mangamma ...Petitioner/1st defendant
And:Mannem Mahalaxmi and others ..Respondents/plaintiff

To,
R-2, Dunga Krishna @ Polayya S/o late chalamayya, aged 61 years business, Gunapalem street, srikakulam town and district.

Please take notice that the above **I.A 121/2019 in O.S 215/2018** was posted to **20/04/2023** for your appearance in the above said court. you informed to appear on the said date at **10:30 AM** in person or through advocate and if you fail to appear the Aforesaid matter will be decided Exparte on merits.

P.S. GANDI
Advocate,
Srikakulam
Cell: 9848063543

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE E.A.138/2022 IN E.P, No. 48/2020 IN O.S. 108/2005

Between: **Palla Sanyasamma** --Petitioner / D.Hr
And : **Kalla. Suramma,** (Died) and others --Respondents/ J.Drs

To,
J.Dr No-21: Karusoda Kumari, D/o thavilayya, Hindu aged about 40 years, R/o Dharmalakshmipuram Village, and Post, Pathapatnam Mandal, Srikakulam District.

NOTICE

Please take this notice that the above matter is posted **20/04/2023** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **20/04/2023 at 10.30 A.M** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

By Court Order
P.V.RAMANA DAYAL
Advocate for D.Hr,
Srikakulam
Cell: 9849171366

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.A. 70/2018 IN H.M.O.P. No. 12/2013

Between: Thota Annapurna --Petitioner / Respondent
And:
Thota Narayana @ Narayanarao --Respondent/ Petitioner

To, Defendant :
Thota Narayana @ Narayanarao, S/o. Late Appanna, Hindu aged about 62 years, Rtd Superintendent, Vamsadhara project, R/o. House No.4475, 10th ward, Pedda gopuravari street, Hulco colony, Mettekavalasa, Amadalavalsa Srikakulam District.

NOTICE

Please take this notice that the above matter is posted **25/04/2023** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **25/04/2023 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

By Court Order

PV RAMANA DAYAL
Advocate for Plaintiff,
Srikakulam
Cell: 9849171366

IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE cum SPECIAL MOBILE COURT AT SRIKAKULAM.
O.S.No:175/2022.

Between: Jarajapu Ramakrishna Rao --Plaintiff.
And: Narayanasetti Ratnakara Rao --Defendant.

To: **Narayanasetti Ratnakara Rao,** S/o late Narasimha Murthy, Hindu, aged 45 years, D.No.7-176, Chilakapalem Village, Etcherla Mandalam,Srikakulam District,

Take notice that the above Suit is posted for your notice and that you are hereby appear before the Honourable court of the **IIIrd Additional Junior Civil Judge cum Special Mobile Court,** Srikakulam on **04.05.2023 at 10-30 A.M** personally or through Advocate. If you fails to appear the matter will be decide exparte.

VULLAKULA KRISHNA RAO
ADVOCATE
Srikakulam Town & District
Cell: 8309502074

IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE cum SPECIAL MOBILE COURT AT SRIKAKULAM.
I.A.No: 135/2022 in O.S.No:175/2022.

Between: Jarajapu Ramakrishna Rao --Petitioner/Plaintiff.
And : Narayanasetti Ratnakara Rao --Respondent / Defendant.

To:
Narayanasetti Ratnakara Rao, S/o late Narasimha Murthy, Hindu, aged 45 years, D.No.7-176, Chilakapalem Village, Etcherla Mandalam, Srikakulam District.

Take notice that the above Petition is posted for your notice and that you are hereby appear before the Honourable court of the **IIIrd Additional Junior Civil Judge cum Special Mobile Court, Srikakulam on 04.05.2023 at 10-30 A.M** personally or through Advocate. If you fails to appear the matter will be decide exparte.

VULLAKULA KRISHNA RAO
ADVOCATE
Srikakulam Town & District
Cell: 8309502074

IN THE HONOURABLE COUNT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
E.P 60/2018 IN O.S 138/2015

Between: Kunuku Dalodu. --DHR
And: G. Suryanarayana & others --JDRS

To,
1. Guruvu Suryanarayana, S/o Venku Naidu, Dr.No: 13-61,Dharamavaram village, etcherla Mandal, Srikakulam District.
2. Guruvu Ramarao, S/o Venku Naidu, -Rest do-
3. Guruvu Mohan, S/o Venku Naidu. -Rest do-
4. Kunuku Akkamma, W/o late China Appanna -Rest do-

NOTICE

Take Notice that the above **EP 60/2018** stands posted to **27.04.2023** for Notice under order 21 Rule 32 of CPC to JDRS by way paper publication. Therefore you are here by directed to appears eighter in person or through an Advocate on **27.04. 2023 at 10.30 AM.,** before the Honourable Count. failing which the above EP will be decided in absence hence this notice.

(As per order of the Honourable Count)

KASPA KAMESWARA RAO
ADVOCATE
Srikakulam
Cell 944147576003

తాగునీరు వృథా చేయొద్దు

మాట్లాడుతున్న సీతారాం

ప్రజాశక్తి - బూర్జ

తాగునీటిని వృథా చేయకండి అని స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రజలకు విజ్ఞప్తి చేశారు మండలంలో పాలవలస సచివాలయం పరిధిలో లక్కుపురం, పొనుగుపర్త పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏడాదిగా లక్కుపురంలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడినట్లు మహిళలు నా దృష్టికి తెచ్చారని అన్నారు. తాగునీటి సమస్య లేకుండా మహిళలు బాధ్యతగా కుళాయి నీటిని వినియోగించుకోవాలని గ్రామస్తుడు డి.సూర్యనారాయణను కోరారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు కాలేదని స్పీకర్‌ను ప్రజలు కోరారు. దీనిపై హౌసింగ్ ఎఇ రమణమూర్తిని పిలిచి సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామంలో ఆశా వర్కరును నియమించాలని కోరగా స్పీకర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.దీప, సర్పంచ్ విజయలక్ష్మి, కృష్ణ, జెడ్‌పిటిసి రామారావు, జల్లు బలరాంనాయుడు, నాగేశ్వరరావు, వాసుదేవరావు, తహశీల్దార్ రమణారావు, ఎంపిడిఒ రవీంద్రబాబు, ఎఒ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృతి

మృత్యువాత పడిన గొర్రె పిల్లలు

ప్రజాశక్తి - పోలాకి

కుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన అంపలాంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. అంపలాంకు చెందిన పల్ల రాజులు ఉరజాం వద్ద పొలంలో గొర్రెల మంద వేశాడు. ఆదివారం అర్ధరాత్రి వీధి కుక్కలు మందపై దాడి చేయడంతో 20 గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. మరికొన్ని గాయపడ్డాయి. పశువైద్యాధికారి విజయ భాస్కర్ వైద్యసేవలు అందించారు. కాపరిని గ్రామ పెద్దలు కణితి కృష్ణారావు, సర్పంచ్ కణితి సత్తిబాబు, తదితరులు పరామర్శించారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

నియామకపు పత్రాలను అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సూచించారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో 20మంది అభ్యర్థులకు పలు సచివాలయాల్లో నియమిస్తూ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో సర్వీసులో ఉంటూ మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసు, తదితర రంగాల్లో కారుణ్య నియామకాలు చేపట్టారు.

దశాబ్దాల కల నెరవేరే రోజు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న పేరాడ తిలక్

ప్రజాశక్తి -నౌపడ

మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేయడానికి ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రావడం ఒక పండగ రోజు అని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్ అన్నారు. సోమవారం నౌపడ, మూలపేటలో సిఎం పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కల ఈ రోజు నెరవేరబోతుందని, పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఎంత దోహదపడుతుందని తెలిపారు. జిల్లా ప్రజల చిరకాల స్వప్నం పోర్టు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయంలో నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ, నాయకులు సుగ్గు రామిరెడ్డి, డి.భూషణ్‌రెడ్డి, రామరాజు, కిరణ్, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో రాష్ట్రానికి అన్యాయం

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, సిపిఎం నాయకులు బి.తిరుపతిరావు అన్నారు. సోమవారం నగరంలోని బాకర్ సాహెబ్‌పేట, రెడ్డికవీధి, న్యూ కాలనీలో ప్రచార భేరిలో భాగంగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

టెక్కలి: కరపత్రాలను అందిస్తున్న నాయకులు

విభజన సమయంలో రాష్ట్ర ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక రైల్వే జోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టుకు సరిపడా నిధులు, రాజధాని నిర్మాణం వీటిలో ఏ ఒక్కటీ పూర్తి చేయలేదన్నారు. పోరాడి ప్రజల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు, ప్రభుత్వరంగ సంస్థలను ప్రజలకు లేకుండా కార్పొరేటు కంపెనీలకు అమ్మకానికి సిద్ధపడ్డారన్నారు. ఇంత చేస్తున్నా కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్యపు స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం కొట్టుమిట్టాడుతోందని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు సామాన్యులపై విపరీత భారాలు మోపి నడ్డి విరుస్తోందని అన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు, నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తున్నారని మోడీ చర్యలను దుయ్యబట్టారు. అంబానీ, అదాని వంటి బడాబాబులకు రూ.లక్షల కోట్లను హారతి పళ్లెంలో పెట్టి, అప్పగిస్తున్నారని అన్నారు. సహజ వనరులను, ప్రజా ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టడం సరికాదన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు డోల శంకరరావు, సిహెచ్ గోవిందరావు, ఎ.సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు, పట్ట ప్రభావతి, పి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పలాస: ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని

పలాస : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అన్నారు. పలాస మండలం గంగువాడ, పెదంచల, ఈదురాపల్లి, విఆర్‌సి.పురంలో ప్రచార భేరి నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: ప్రజల ఉమ్మడి సంపదను దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు పిలుపునిచ్చారు. ప్రచారభేరీలో భాగంగా సోమవారం మండలంలోని జక్కరపేట, జయకృష్ణాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లి యల్లయ్య, బమ్మిడి శేషగిరి, సోమేష్, బొంతు అప్పారావు, రవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి జాడ లేదు

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి - ఆమదాలవలస

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బటన్ నొక్కుడే కనపడుతున్నది గానీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల జాడ ఎక్కడా కనబడడం లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ విమర్శించారు. మున్సిపాలిటీలోని తిమ్మాపురం, ఎన్‌టిఆర్ కాలనీల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో నిత్యావసరాల ధరలకు, ఇప్పటి వైసిపి ప్రభుత్వంలో ఉన్న ధరలతో సరిపోల్చుకోవాలని అన్నారు. స్పీకర్ సీతారాం దృష్టికి కాలువలు, వీధిలైట్లు, రహదారులు, మంచినీరు వంటి సమస్యలను ప్రజలు తీసుకెళ్తే ఇల్లు ఇచ్చిన పార్టీకే సమస్యలు తెలపాలని బదులివ్వడం దారుణమన్నారు. ఎన్‌టిఆర్

పలాస : ర్యాలీలో పాల్గొన్న గౌతు శిరీష

కాలనీలోని ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతమని అన్నారు. గతంలో టిడిపి హయాంలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ప్రస్తుతం ఆమదాలవలస, శ్రీకాకుళం రోడ్డును చూస్తే పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థమవుతుందని అన్నారు. 512 కుటుంబాలకు రూ.పదివేల డిపాజిట్ కట్టించుకొని ఇళ్లను నిర్మించి విశాలమైన రహదారులు, మరుగుదొడ్లు, డ్రైనేజీ, వాటర్ ట్యాంకులను నిర్మించి రెండు మోటార్లు పెట్టి మంచినీటి కోసం ఏర్పాటు చేశామని అన్నారు. రెండు మోటార్లు సీతారాం ప్రైవేట్ స్థలాలకు తరలిపోయాయని ఆరోపించారు. కాలువలలో పూడికతీతలు తీయడం, తాగునీరు అందించడంలో విఫలమైన శాసనసభ్యుడు వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మూడు నెలల్లో టిడ్కో ఇళ్లను పూర్తి చేసి, లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తమ్మినేని గీత, విద్యాసాగర్, సంపతిరావు మురళి, నూకరాజు, నాగేశ్వరరావు, జి.దుర్గాప్రసాద్, కూన ఆంజనేయులు, దవళ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి రావాలి

పలాస: వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని,

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో పాల్గొన్న కూన రవికుమార్

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మండలంలోని చినంచలలో సోమవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ముందుగా గ్రామ పురవీధుల్లో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిపోయాయని, సామాన్యులు బతకడం కష్టతరమైందన్నారు. కార్యక్రమంలో పి.విఠల్‌రావు, బి.కృష్ణంరాజు, తమ్మినేని గంగారాం, వడ్డీ యాదగిరి, చక్రధర్, పైల విష్ణు, సత్తారు సురేష్, నీలాచలం, పినకాన రమేష్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' స్ఫూర్తిని కేడర్‌లో నింపాలి

ప్రజాశక్తి - రణస్థలం

లోకేష్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామగ్రామన కార్యక్రమాలు నిర్వహించి, యువగళం స్ఫూర్తిని పార్టీ కేడర్‌లో నింపాలని టిడిపి ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సోమవారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 20న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ఆలయాల్లో పూజలు చేయాలని కోరారు. వేసవిలో విద్యుత్, తాగునీటి సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తాను తీసుకెళ్తానన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం-ప్రతి ఇంటికీ కలిశెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-పలాస

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన సింగారపు గిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి గ్రామ యువత సూచన మేరకు పవనపుత్ర సేవా సంస్థ అండగా నిలిచింది. రూ.10వేలు ఆర్థిక సాయం సోమవారం చేసింది. పిల్లల విద్యకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు మజ్జి భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు బి.సురేష్, ఎన్.ప్రకాశ్, నవీన్, ఎన్.ప్రేమ్‌కుమార్, సిహెచ్ సింహాచలం, టెంక నవీన్, చంటి, శంకరరావు, జగదీష్, మధు, రవి, కృష్ణ, మురళి పాల్గొన్నారు.

చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి - పోలాకి

మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్న చెరువులను పలువురు ఆక్రమించి, పంటలు సాగు చేస్తున్నారని, తక్షణమే ఆక్రమణలు తొలగించాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర కోశాధికారి డిక్కల ప్రదీప్ కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.శ్రీములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గాతలవలస పంచాయతీ దువ్వలస గ్రామానికి చెందిన కర్ర చెరువు సర్వే నెంబర్ 84లో దాని పూర్వ విస్తీర్ణం సుమారు 100 ఎకరాలు ఉండేదని, ప్రస్తుతం 15 ఎకరాలకు పరిమితమైందని వివరించారు. ఈ విధముగా చెరువులు ఆక్రమణ వల్ల ప్రజలకు, పశు

తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రదీప్

పక్షాదులకు తాగు, సాగునీరు కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుల ఆక్రమణలను తొలగించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థి మృతిపై దర్యాప్తు

విద్యార్థి బంధువులతో మాట్లాడుతున్న పిఒ

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండలంలోని పెద్దమడి గిరిజన గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి సవర సుశాంత్ ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి సోమవారం దర్యాప్తు చేపట్టారు. ముందుగా పాతపట్నంలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి, వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి పెద్దమడి పాఠశాలకు వెళ్లి సిబ్బంది, విద్యార్థులతో విడివిడిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గిరిజన సంఘ నాయకులు పిఒను కోరారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని, సిబ్బంది లోపాలుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నుండి న్యాయం చేస్తామని అన్నారు. ఆమెతో పాటు డీడీ నగేష్, ఎటిడబ్ల్యు రాజ్యలక్ష్మి, తహశీల్దార్ పి.సరోజని, ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు, సిఐ వినోద్‌బాబు, ఎస్ఐ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

కేన్సర్ రోగికి సోషల్ రెస్పాన్సిబులిటీ ఆర్గనైజేషన్ రూ.10వేలు ఆర్థిక సాయం అందించింది. పట్టణంలోని డబ్బీరు వీధిలో నివాసం ఉంటున్న నాళం శ్యామలాదేవి కేన్సర్‌తో బాధపడుతోంది. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్ఒ సభ్యులు కిరణ్, తిరుపతి, సాయి, ధనుష్, రంగ, తదితరులు పాల్గొన్నారు.

వి ఫర్ నీడ్ సాయం

సంతబొమ్మాళి: కేన్సర్‌తో బాధపడుతున్న వడ్డివాడకు చెందిన కెటి.నాయుడు, పల్లేవలసకు చెందిన నీలవేణిలకు అమెరికాకు చెందిన వి ఫర్ నీడ్ సంస్థ మనబడి అసోసియేషన్ ద్వారా రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా బాధితులు ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మెండ రామినాయుడు, రెడ్డి సూరిబాబు, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, రొక్కం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ పరామర్శ

ప్రజాశక్తి-గార

తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించారు. శ్రీకూర్మం పంచాయతీ సెగిడిపేట, నగరాల వీధిలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబసభ్యులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

మాట్లాడుతున్న ఎన్.వి రమణ

ప్రజాశక్తి - లావేరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌వి.రమణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చాలని చూస్తోందని అన్నారు. ప్రజల పన్నులతో నిర్మించబడిన భారీ పరిశ్రమలు, ఎల్ఐసి, రైల్వే, విమానయానాలు, బొగ్గు గనులు, ఓడరేవులు అన్ని కారుచౌకగా కార్పొరేట్లకు దారదత్తం చేయాలని చూస్తోందని అన్నారు. అనంతరం లావేరు మండల సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ఎం.గౌరీ శంకర్, కో కన్వీనర్లగా ఎల్.లక్ష్మి, బి.ఉత్తర, కె.సుజాత, ఎల్.రాంబాబు, కమిటీ సభ్యులుగా టి.హేమ, ఎల్.చిన్నమ్మడు, బి.శ్రీరామ్మూర్తి, టి.రామానుజమ్మ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఉపయోగకరం

నరసన్నపేట: ఎండలు తీవ్రంగా ఉన్నాయని, పాదచారులు, ప్రజలకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని మేజరు పంచాయతీ సర్పంచ్ బి.శంకర్ అన్నారు. సోమవారం సంతలో టిటిడి వెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శంకర్ ప్రారంభించారు. ఈ చలివేంద్రంలో మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి నాగవంశం శ్రీనివాస్, అన్నమాచార్య భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం

మూలపేట సర్పంచ్ బాబూరావు

ప్రజాశక్తి -నౌపడ

జిల్లా ప్రగతి పథంలో నడిచేందుకు మూలపేట పోర్టుతో నాంది పలుకుతున్న ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని మూలపేట సర్పంచ్ బాబూరావు, వైసిపి నాయకులు జీరు రాంబాబు అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో రూ.4362 కోట్లతో మొదటి దశ గ్రీన్ ఫీల్డ్ పోర్టు శంకుస్థాపనకు మూలపేట వస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మూలపేట, విష్ణుచక్రం రైతులకు సంబంధించి 321 ఎకరాలు సేకరించి, ఎక్కడా లేనివిధంగా ఎకరాకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం చెల్లించి ప్రభుత్వం ఉదారతను చాటుతోందన్నారు. ప్రాజెక్టు శంకుస్థాపనకు ముందే 594 మంది నిర్వాసిత కుటుంబాలు గుర్తించి రూ 9.91 లక్షలు చొప్పున చెల్లించడంపై ఆనందం వ్యక్తం చేశారు. నౌపడలో కోరినచోట 55 ఎకరాలు యుద్ధ ప్రాతిపదికన సేకరించి రూ.35 కోట్లతో అధునాతన హంగులతో

బాబూరావు

జీరు రాంబాబు

ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టడం స్వాగతిస్తున్నామని తెలిపారు. ఏ ఒక్క నిర్వాసితునికీ నష్టం లేకుండా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, తహశీల్దార్ చలమయ్య, రెవెన్యూ అధికారులు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రావాల్సిన నష్టపరిహారం ప్రతి రూపాయితో సహా నిర్వాసితులందరికీ అందిస్తే స్నేహపూర్వక వాతావరణంలో భూముల అప్పగిస్తామని తెలిపారు.

చింతాడ మంజు గణపతి

ఉత్తరాంధ్రకు వెలుగు రేఖ మూలపేట పోర్టు

టెక్కలి రూరల్: ఉత్తరాంధ్ర జిల్లాలకు మూలపేట పోర్టు వెలుగు రేఖ అని వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు చింతాడ మంజు గణపతి అన్నారు. తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం ఆమె మాట్లాడారు. జిల్లా ప్రజలు కొన్ని దశాబ్దాల నాటి కల మూలపేట పోర్టు అని, సిఎం శంకుస్థాపనకు రానున్నారని, ఈసందర్భంగా నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రూ.4362 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు తొలిదశ నిర్మాణం, ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణానికి రూ.35 కోట్లతో శ్రీకారం చుట్టారని, జగన్‌కు స్వాగతం పలికేందుకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

పిఎన్‌బి సేవలను వినియోగించుకోవాలి

విశాఖ రేంజ్ డిజిఎం వి.నీలిమ

ప్రజాశక్తి - పలాస

పంజాబ్ నేషనల్ బ్యాంకు(పిఎన్‌బి) సేవలు సద్వినియోగించుకోవాలని విశాఖ రేంజ్ డిజిఎం వి.నీలిమ అన్నారు. సోమవారం పాత సత్య సరోజని లాడ్జి భవనంలో ఏర్పాటు చేసిన నూతన బ్యాంక్ శాఖను పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో 12,700 బ్రాంచ్‌లు, 13వేల ఎటిఎంలు ఉన్నాయని, వీటి ద్వారా ఖాతాదారులకు అనేక పథకాలతో సేవలు అందిస్తున్నామని అన్నారు. దేశంలోనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరువాత పిఎన్‌బి మాత్రమే అధిక బ్రాంచ్‌లు కలిగి ఉండడంతో పాటు 12.74 లక్షల కోట్ల రూపాయలు లావాదేవీలు జరుగుతున్నాయని, అందులో 8 లక్షల కోట్ల రూపాయలు రుణాల రూపంలో ఉన్నాయని అన్నారు. దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో లండన్, దుబాయ్, నేపాల్, భూటాన్ తదితర దేశాల్లో బ్రాంచ్‌లు ఉన్నాయని అన్నారు. విశాఖ రేంజ్‌లో ప్రస్తుతం 66 బ్రాంచ్‌లు ఉండగా పలాసలో నూతనంగా ప్రారంభించామని, రూ.10కోట్లతో లావాదేవీలు జరుగుతాయని ఆశిస్తున్నామని అన్నారు. దీనికి స్థానిక వ్యాపారస్తులు సహకరించాలని ఆమె కోరారు. పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ మాట్లాడుతూ జీడి వ్యాపారస్తులకు మార్చి నుంచి జూన్ వరకు జీడిపిక్కల కాలంలో వ్యాపారస్తులకు నగదు అవసరముంటుందని, ఆ

బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న మల్లా సురేష్

సమయంలో వ్యాపార రుణాలు మంజూరు చేసేందుకు దృష్టిసారించాలని కోరారు. ముందుగా ఎటిఎంను పలాస వైశ్యసంఘం మాజీ అధ్యక్షులు మల్లా భాస్కరరావు, లాకర్ రూమ్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం పూర్వ జిల్లా కార్యదర్శి శాసనపురి మురళీలు ప్రారంభించారు. కార్యక్రమంలో పిసిఎం కార్యదర్శి కె.వి.శివ, బ్యాంక్ అధికారులు ఎల్.అప్పలరాజు, ఎ.గోవిందరావులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు 'కళా' పరామర్శ

లావేరు: మండల కేంద్రానికి చెందిన శ్రీకాకుళం తహశీల్దార్ ఎన్.వెంకటరావును టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కళా వెంకటరావు పరామర్శించారు. వెంకటరావు తల్లి దుర్గమ్మ, భార్య పద్మజల చిత్రపటానికి సోమవారం పూలమాలేసి, నివాళులర్పించారు. ఒకే రోజు కుటుంబంలోని ఇద్దరు చనిపోవడం బాధాకరమన్నారు. పరామర్శించిన వారిలో ముప్పిడి సురేష్, యినపకుర్తి తోటయ్యదొర, ఎం.రమణ, పిన్నింటి మధుబాబు, వెంకటేశ్వరరావు, మాకన శంకరరావు, ఎల్.శ్రీనివాసరావు, ఆనంద్, జగన్నదొర, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కళా వెంకటరావు

పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

ఆమదాలవలస :పాలిసెట్-2023 ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ తరగతులను ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు మండలంలోని దన్నాన్నపేట వద్దనున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు హాజరు కావాలనుకునే విద్యార్థులు ఈ నెల 18వ తేదీ నుండి కళాశాలలో వారి పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి పాసైన, పరీక్షలు రాసిన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. శిక్షణా తరగతుల అనంతరం చివరగా పాలిసెట్-2023 నమూనా పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు.

'లోతుగెడ్డ'కు వ్యాపారుల మద్దతు

కొత్తూరు: రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున పోటీ చేసినా తమ మద్దతు ఉంటుందని వైసిపి నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాద్‌కు వ్యాపారులు మద్దతు తెలిపారు. ఆదివారం రాత్రి ఒక కళ్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో లోతుగెడ్డకు వారు మాట ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో కులశేఖర్, ఆళ్వార్ పాల్గొన్నారు.

అసిరినాయుడుతో పార్టీకి సంబంధం లేదు

పొందూరు: మండలంలోని బురిడికంచరాం గ్రామానికి చెందిన గులివిందల అసిరినాయుడుపై వస్తున్న ఆరోపణలతో జనసేన పార్టీకి సంబంధం లేదని ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'జనసేన నాయకుడు మోసానికి కిరాణా వ్యాపారి బలి' అంటూ ఓ దినపత్రికలో (ప్రజాశక్తి కాదు) వచ్చిన కథనాన్ని తప్పుబట్టారు. దానికి తమ పార్టీతో సంబంధం లేదని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అసిరినాయుడు వ్యక్తిగత సమస్యల కారణంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, ఆయన కనీసం జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యుడు కూడా కారని తెలిపారు. మండలంలో జనసేన పార్టీ ఎదగకుండా చేయడానికి ఇది ఒక రాజకీయ ఎత్తుగడని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యలకల రమణ ఆరోపించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

పట్టణంలో స్వేచ్ఛావతి గ్రామ దేవత సంబరాల్లో భాగంగా అన్ని వీధుల్లో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించి, ప్రత్యేకంగా దృష్టి సారించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు కోరారు. సోమవారం మున్సిపల్ అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. జన సంచారం ఎక్కువగా ఉంటుందని, అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతి వీధిలోనూ శానిటేషన్ చేయించాలని, దుకాణాల వద్ద ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని, మంచినీటికి కొరత లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో 10, 11వ వార్డుల ఇన్‌ఛార్జిలు రోకళ్ల భాస్కరరావు, కాళియా గౌడో, జన సైనికులు రుక్కు, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

జగన్నాథపురం గ్రామంలో సర్పంచ్ జోగి రాములమ్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పూటల పనికి వెళ్తూ రోజుకు రూ.275లు కూలీ వచ్చేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పుక్కళ్ల లక్ష్మణరావు, ఫీల్డ్ అసిస్టెంట్ జోగి హరి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

'కణితి' సంతాప సభ

ప్రజాశక్తి - పలాస

డాక్టర్ కణితీస్ ప్రభుత్వ ఐటిఐలో కణితి విశ్వనాథం సంతాప సభ సోమవారం నిర్వహించారు. 1980లో స్థాపించిన ఐటిఐను ప్రభుత్వ ఐటిఐగా 1989లో మార్చిందని, రూ.40 కోట్ల విలువైన ఆస్తులను విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వానికి దారాదత్తం చేశారని కొనియాడారు. ప్రస్తుతం ఆయన లేకపోయినా డాక్టర్ కణితి జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని ప్రిన్సిపాల్ పైల జవహార్ అన్నారు. పలాస ఐటిఐలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దేశంలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు సంపాధించి ఆయన పేరు ప్రఖ్యాతులను దశదిశగా వ్యాపింపజేశారని అన్నారు. అనంతరం విద్యార్థులతో ఐటిఐ నుంచి ఆయన స్వగ్రామం గౌతమ్ నివాస్ వరకు శాంతి ర్యాలీగా వెళ్లి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రవి, శ్రీదేవి, చౌదరి, వాసులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కవిటి

మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో 90 శాతానికి పైగా ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి జ్వరాలు అదుపులోకి తీసుకురావాలని జనసేన సమన్వయకర్త డి.రాజు డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో పర్యటించిన ఆయన జ్వర పీడితులతో మాట్లాడారు. స్థానిక పరిస్థితులు తెలుసుకున్నారు. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, రెక్కాడితేగాని డొక్కాడని గ్రామస్తులకు తక్షణమే ప్రభుత్వం స్పందించి వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బడే రాజు, సురేష్‌కుమార్, బడగల రామకష్ణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న రాజు

అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి - పలాస

అవగాహనతో అగ్నిప్రమాదాల నివారణ సాధ్యమని, వీటిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సోమేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం రామకృష్ణాపురంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, విద్యుత్ వల్ల సంభవించే ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఎత్తైన భవనాల్లో అగ్నిప్రమాదాలు జరిగితే తాళ్ల సహాయంతో ఏ విధంగా కిందికి తీసుకురావాలో చేసి చూపించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కరరావు, యుగంధర్, ప్రేమ్‌కుమార్, మన్మథరావు, సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టణంలోని పురుషోత్తపురం మోడల్ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వాటర్ డెమోన్‌స్ట్రేషన్ చేసి చూపించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గడ్డాడ శివప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, అగ్నిమాపకశాఖ సిబ్బంది ఆర్.సూర్యారావు, ఎన్.నీలాచలం, ప్రసాద్, భీమారావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పలాస : అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

రణస్థలం రూరల్: ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని రణస్థలం అగ్నిమాపక అధికారి పైల అశోక్ అన్నారు. ఎస్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఎలా రక్షించుకోవాలో డెమో నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఇఆర్ స్కూల్ చైర్మన్ నడుకుదిటి ఈశ్వరరావు, డైరెక్టర్ ఎన్.తేజబాబు, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్, అగ్నిమాపక సిబ్బంది కె.పోలినాయుడు, ఉరిటి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరు: అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా సోమవారం స్థానిక రాజ్ శ్రీనివాస్ ఉన్నత పాఠశాలలో ఫైర్ అధికారి జి.రమణమూర్తి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నవారిని ఎలా కాపాడాలో డెమో ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.భూ లక్ష్మి, జి.సింహాచలం, కె.తిరుపతిరావు, అగ్నిమాపకశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక అధికారులు

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

శ్రీకాకుళం అర్బన్: అగ్ని ప్రమాదాలతో పాటు ఎటువంటి విపత్తు సంభవించినా అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను అరికట్టాలని అగ్నిమాపకశాఖ జిల్లా సహాయ అధికారి ఎం.వరప్రసాద్ అన్నారు. రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యాన అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బలగలోని అమర్, కౌముది పాఠశాలలో సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది విపత్తుల సమయంలో అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఎలా ప్రతిస్పందించి, నివారణ చర్యలపై డెమో నిర్వహించారు.

సిఎం సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - నందిగాం

ఈ నెల 19న మూలపేట పోర్టు శంకుస్థాపనకు సిఎం వస్తున్నారని, ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని నందిగాం ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఎం నీలవేణి ఆధ్వర్యాన సిసిలు, సిఎఫ్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని పథకాలూ మహిళల పేరున నేరుగా జమ చేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహిళలంతా జగన్మోహన్‌రెడ్డి సభకు హాజరయ్యేలా చూడాలని వెలుగు సిబ్బందిని కోరారు. సమావేశంలో నందిగాం ఎంపిడిఒ హెచ్‌వి రమణమూర్తి, ఎంఎంఎస్ అధ్యక్షులు, ఇచ్ఛాపురం, ఎల్ఎన్‌పేట ఎపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

మృతుని కుటుంబానికి 'స్నేహహస్తం'

ప్రజాశక్తి - కవిటి

చేతికి అందొచ్చిన కొడుకు పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి మేమున్నామంటూ సచివాలయ ఉద్యోగులు భరోసా ఇచ్చారు. విద్యుదాఘాతంతో బెజ్జిపుట్టుగ సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ శివంగి వాసు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆ కుటుంబానికి సచివాలయ ఉద్యోగులు స్నేహ హస్తం అందించారు. గ్రామానికి చేరుకుని రూ.46,601లు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భవిష్యత్‌లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.సూర్యనారాయణ, సర్పంచ్ ప్రతినిధి కాయ భీమసేను, మాజీ సర్పంచ్ పులకల శ్రీరాములు, డివిజన్ సచివాలయ సంఘం అధ్యక్షులు పొల్లాయి అశోక్, ఇఒ వీరభద్ర స్వామి, మన్మథరావు, కోటేశ్వరరావు, పందిరి రమేష్, భూపతి, సతీష్, మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

వాండ్రంగిలో 'జగనన్నే మా భవిష్యత్'

ప్రజాశక్తి - జి సిగడాం

మండలంలోని వాండ్రంగిలో, దవలపేటలో వైసిపి మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ ఆధ్వర్యాన జగనన్నే మా భవిష్యత్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో చిత్తిరి మోహన్, సర్పంచులు సాకేటి నాగరాజు, మంజు, తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు సమాయత్తం చేయాలి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

రానున్న ఖరీఫ్ సీజన్‌కు రైతులను సమాయత్తం చేయాలని వ్యవసాయ సహాయకులకు వ్యవసాయశాఖ అధికారి శ్రీదేవి సోమవారం సూచించారు. మట్టి నమూనాలు సేకరణ, ఖరీఫ్‌లో అవసరమైన వరి విత్తనాలపై సమీక్షించారు. రైతుల వారీగా ఇండెంట్ తీసుకోవాలన్నారు. రైతులను సమాయత్తం చేసే బాధ్యత మీపైనే ఉందని చెప్పారు. సమీక్షలో వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న వ్యవసాయ అధికారి శ్రీదేవి

వివేకా హత్య కేసులో వాస్తవాలు బట్టబయలు

ప్రజాశక్తి - పొందూరు

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

వైఎస్ వివేకానంద హత్య కేసులో మరో బాబాయి భాస్కరరెడ్డి అరెస్టుతో పాటు కుటుంబ సభ్యుల ప్రమేయంపై వాస్తవాలు బట్టబయలు కావడంతో వైసిపి నాయకులు పాపం పండిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఆరోపించారు. మండలంలోని మలకాం, తాడివలస, రాపాక, కనిమెట్ట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన టిడిపి సానుభూతిపరుల కుటుంబాలను సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. వివేకా హత్యను పక్కదారి పట్టించేందుకు ఎన్నో కుట్రలు, ఆరోపణలు చేసినప్పటికీ చివరికి దొరికిపోయారని అన్నారు. ఆయన హత్యతో సంబంధం ఉన్న ఎన్నో పెద్ద తలకాయలు బయటకు రావాల్సి ఉందని, దీనిపై సిబిఐ లోతైన విచారణ జరిపి, వారందరిని అరెస్టు చేసి న్యాయస్థానంలో నిలబెట్టాలని అన్నారు. 2019లో ఎన్నికలలో సానుభూతి కోసం వైసిపి చేసిన కుట్రలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో జగన్‌మోహన్‌రెడ్డి అధికారం కోసం ఎంతటికైనా దిగజారుతాడన్న విషయం ప్రజలు గ్రహించారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఆయనతో పాటు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకరభాస్కరరావు, సర్పంచ్ జాడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న రవికుమార్

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఆమదాలవలస

సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ రావాడపేటలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎంటి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందంతో అవగాహన కల్పించారు. బృందం సభ్యులు మాట్లాడుతూ పలానా బ్యాంకు నుండి మాట్లాడుతున్నామంటూ ఎవరైనా ఫోన్ చేసి బ్యాంక్ అకౌంటు వివరాలను అడిగితే సమాచారాన్ని ఇవ్వవద్దని సూచించారు. ఎటిఎం వద్ద అపరిచితులకు డబ్బులు విత్‌డ్రా చేసి పెట్టమని కార్డును ఇవ్వరాదని సూచించారు. పలు బీమా పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంధ్యారాణి, కళాజాత బృందం సభ్యులు శంకరరావు, కృష్ణారావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న సభ్యులు

ప్రమాద బీమా తప్పనిసరి

ప్రజాశక్తి - బూర్జ

ప్రమాద బీమా ప్రతి ఒక్క ఖాతాదారునికి ఎంతో అవసరమని బూర్జ విశాఖ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ కిరణ్‌కుమార్ మండలంలో పెద్దలంక గ్రామంలో సోమవారం సాయంత్రం ప్రధానమంత్రి సురక్షత బీమా జీవనజ్యోతి పథకంలో ప్రతి ఒక్క ఖాతాదారుడు నమోదు కావాలని ఆయన అన్నారు. ప్రమాదం వల్ల ఇంటి పెద్ద దిక్కును కోల్పోయినా, సహజ మరణాలు కోల్పోయిన కుటుంబానికి రెండు లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని కుటుంబానికి కొంత ఆర్థికంగా ఇబ్బంది తగ్గించవచ్చని ఆయన అన్నారు అలాగే పంట రుణాలు బంగారం గృహ నిర్మాణ వంటి ఎన్నో లోన్లు ప్రభుత్వం బ్యాంకులను ఇస్తుందని, ప్రతి ఒక్క కథదారుడు అది సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఆయనతోపాటు అచ్చం నాయుడు జగన్ ఖాతాదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కిరణ్‌కుమార్

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

ప్రజాశక్తి - ఆమదాలవలస

యువకులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎస్ఐ వై.కృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం వద్ద పూజారి పేటకు చెందిన నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ కేంద్రాన్ని యువకులు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేతాజీ యూత్ సభ్యులు చిగురుపల్లి వెంకటేష్(చిన్ను), కిల్లి సతీష్, యశ్వంత్, పేడాడ సతీష్, హరీష్, వెంకటేష్, చిగురుపల్లి విష్ణు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిఎఫ్ఎల్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ కృష్ణ